పదిలో రూరల్ విద్యార్థుల హవా

డిచ్‌పల్లి మండలంలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు



మంద అమూల్య, పి.మానస, అంగోత్ రామ్‌చరణ్, పి.వనిత, మూడ్ రవళి, అమూల్య, సిరికొండ మండలం

ధర్పల్లి మండలంలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు



చాట్ల చందన, లోలం మేఘన, మెగావత్ పల్లవి, సబావత్ అంకిత, పద్మ అక్షయ, అక్కు సాత్విక, ఇందల్వాయి మండలం

జక్రాన్‌పల్లిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు



శ్రీజారెడ్డి, సోనికుమారి, రమోలరాజ్, హర్షిత, శంకర్



పి.మనోజ 9.5 జీపీఏ, జి.అమృత 9.2 జీపీఏ

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పదోతరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండలంలో మొత్తం 1217మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 1137 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 93.4 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో రాజగంగారాం తెలిపారు. మండలంలో 32 ఉన్నత పాఠశాలలుండగా అందులో 9 ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేటు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఏడుగురు విద్యార్థులు 10/10 జీపీఏ మార్కులు సాధించారు. గురుకుల పాఠశాలల విద్యార్థినులు అమూల్య, మానస, సాక్షి, జ్యోతిబాపూలే బాలుర పాఠశాల విద్యార్థి నిశాంత్‌రెడ్డి, వందేమాతరం హైస్కూల్ విద్యార్థులు మూడ్ రవళి, అంగోత్ రామ్‌చరణ్, విద్యా హైస్కూల్ పృథ్వీ 10జీపీఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్లు, ఎంఈవో ప్రత్యేకంగా అభినందించారు.

ఇందల్వాయిలో 98.53 శాతం.

ఇందల్వాయి: మండలంలో మొత్తం 453 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 446 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తం 98.53 శాతం ఉత్తీర్ణత నమోదయిందన్నారు. నల్లవెల్లి గ్రామానికి చెందిన అక్కు సాత్విక 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: ధర్పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఐదుగురు విద్యార్థినులు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్ తెలిపారు. 29 మంది విద్యార్థులు 9కంటే ఎక్కువ జీపీఏ సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీఅరబిందో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శ్రీఅరబిందో హైస్కూల్ ఎస్సెస్సీ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థినుల సంజన 10 జీపీఏ, వరలక్ష్మీ 9.3, వర్షిని, నందిని 9.2, ఆకాష్ 9.0 జీపీఏ సాధించారు. పాఠశాల సెక్రటరీ లింగారెడ్డి విద్యార్థులను అభినందించారు.

జక్రాన్‌పల్లి మండలంలో 99.79 శాతం

జక్రాన్‌పల్లి: మండలంలో మొత్తం 473 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 472 మంది విద్యార్థులు పాసయ్యారు. తొర్లికొండ, కొలిప్యాక్, కస్తూర్బా గాంధీ విద్యాలయం జక్రాన్‌పల్లి, పడకల్, కలిగోట్, చింతలూర్, లక్ష్మాపూర్, వివేకానంద స్కూల్ (మునిపల్లి), ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ (గాంధీనగర్) బ్రాహ్మణ్‌పల్లి, మోడల్ స్కూల్ జక్రాన్‌పల్లి, మునిపల్లి, కేశ్‌పల్లి, సికింద్రాపూర్, అర్గుల్, బ్రాహ్మణ్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 89 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒకరు ఫెయిల్ అయ్యారు. బ్రాహ్మణ్‌పల్లిలోని ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ విద్యార్థినులు శ్రీజారెడ్డి, సోనికుమారి, రమోలరాజ్ 10జీపీఏ సాధించారు. అలాగే పడకల్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు శంకర్, హర్షిత 10 జీపీఏ సాధించారు.

రూరల్ మండలంలో..



శ్రీవర్ష 10 జీపీఏ, అక్షయ 9.7 జీపీఏ

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరు విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. మేఘన 9.5, వైశాలీ, కే వివేక్ విద్యార్థులు 9.3 జీపీఎ సాధించినట్లు హెచ్‌ఎం అమర్‌నాథ్ తెలిపారు. మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 41 మంది ఉత్తీర్ణత సాదించారు. మండలంలోని 10 ఉన్నత పాఠశాలలు ఉండగా గుండారం, జాలాల్‌పూర్,కాలూర్, ఖానాపూర్ పాఠశాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మోపాల్ మండలంలోని బోర్గం పాఠశాల విద్యార్థిని సీఎచ్ దాక్షయణి, బాలికల రెసిడెన్సియల్ విద్యార్థిని శ్రీవర్ష 10 జీపీఏ సాధించినట్లు ఉమ్మడి మండలాల ఎంఈవో రామారావు తెలిపారు. మోపాల్ మండలంలో 93.66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. కంజర బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థిని కలం శ్రీవర్ష 10 జీపీఏ సాధించగా, మామిడి అక్షయ 9.7 జీపీఏ సాధించినట్లు ఆయన వివరించారు.



గుణకరణ్, అక్షర, హర్షిణి 9.8 జీపీఏ, విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలో 562 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 544 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 96.80 శాతం ఉత్తీర్ణత నమోదైంది. చీమన్‌పల్లి జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని అమూల్య 10 జీపీఏ సాధించింది. సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు భార్గవ్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, రతీష్, నిత్యశ్రీ 10 జీపీఏ సాధించారు. నిత్య, వర్షిణీ, వైష్ణవి, భానువ్య, బ్లెస్సీ, సంజన, నీరజ్‌రాథోడ్, శ్రీకాంత్, సిరికొండ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన అక్షర, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన గుణకరణ్, హర్షిణి, చీమన్‌పల్లి జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. ప్రతిభ హైస్కూల్‌కు చెందిన సాయిశివాని 9.7, సత్యశోధక్ పాఠశాలకు చెందిన 12 మంది 9.7, 11 మంది విద్యార్థులు 9.5 జీపీఏ సాధించారు. మండలంలో 17 ఉన్నత పాఠశాలలుండగా తొమ్మిది పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది.

జోరుగా బీజేపీ శ్రేణుల ప్రచారం





నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు.. తాళ్లరామడుగు గ్రామంలో..

నిజామాబాద్‌నాగారం: నగంరలోని పద్మనగర్, హనుమాన్ నగర్, యాదగిరి బాగ్ కాలనీలలో మంగళవారం బీజేపీ శ్రేణులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ దేశం సురక్షితంగా ఉండాలన్నా, ఆర్థికంగా పటిష్టం కావాలన్నా, భారతదేశం విశ్వగురువుగా నిలబడాలన్నా మరోసారి మోదీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ విశ్వసిస్తున్నారన్నారు. మోదీ గ్యారంటీని ఈ రోజు ప్రపంచం మొత్తం నమ్ముతుందన్నారు. తెలంగాణలో ఎంపీ స్థానాలను బీజేపీ అధికంగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు. హరీష్‌రెడ్డి, ధర్మేందర్, సంతోష్, మురళి, అశోక్, శంకర్, సతీష్ ఉన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో బీజేపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల వద్దకు వారు వెళ్లి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నానాపటేకర్, నాంపల్లి బాలయ్య, తాటిపల్లి గంగాధర్, మురళి, నర్సయ్య, రామాగౌడ్, నవీన్, చిన్నబాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్..



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 17వ డివిజన్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల పేరుతో మోసం చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నాయకులు సిర్ప రాజు, దండు శేఖర్, నీలగిరి రాజు, సంతోష్, శివకుమార్, రాజు, గంగమణి, అనిత, మధుకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..



నాకాతండాలో..

డిచ్‌పల్లి: మండలంలోని నాకాతండా, వెస్టీనగర్ తండాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, నాయకులు నల్లవెల్లి సాయిలు, నీరడి పద్మారావు, గుడాల లింగం, రాజలింగం, తారాసింగ్, నయీమ్, ఫైజల్ పాషా, యూసుఫ్, భూమేష్, అంజయ్య, శంకర్, సుదామ్‌పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కార్పొరేటర్లు..

ఖలీల్‌వాడి: నగరంలోని పలు డివిజన్ల బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు మచ్చూర్ నవీన్, అక్బర్, కోమల, కంఠేశ్వర్ టెంపుల్ మాజీ చైర్మన్ కోవూరు జగన్, గంగపుత్ర సంఘం నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. నగరంలో మంగళవారం వారికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, పీసీసీ కార్యదర్శి గుడుగు గంగాధర్ ఉన్నారు.



బీఆర్‌ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

గడపగడపకు కాంగ్రెస్



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: నగరంలోని కంఠేశ్వర్, కుర్మవాడ, ఎస్సీ కాలనీ, హౌసింగ్ బోర్డు, విద్యుత్ నగర్‌లో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కేశ వేణు, నరాల రత్నాకర్, జావీద్ అక్రమ్, ఆకుల సుజాత, విపుల్ గౌడ్, విక్కీ యాదవ్, కౌడపు శరత్, భక్తవత్సలం, రాజేంద్రప్రసాద్, తిరుపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కూరగాయలు విక్రయిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

బీఆర్‌ఎస్‌లో చేరిక

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి తండా మాజీ సర్పంచ్ రూప్‌సింగ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మోహన్‌నాయక్, సుమన్, శ్రీను, శేనియా, గణేష్, శత్రు, గద్దర్ తదితరులున్నారు.



కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,000	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	66,415		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

ఘనంగా కాశీ విశ్వనాథ ఆలయ వార్షికోత్సవం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధానార్చకులు రాజేంద్రత్రిపాఠి ఆధ్వర్యంలో ఉదయం స్వస్తి వాచనము, మహాగణపతి పూజ, మండపారాధన, స్థాపిత దేవత మంత్ర హోమం వంటి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



క్లుప్తంగా

హాస్టల్స్ తెరిచి ఉంచాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని హాస్టల్స్‌ను వేసవి సెలవుల్లో తెరిచి ఉంచాలని గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీనురాథోడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్సిటీలో చదివే విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న కారణంగా వేసవిలో వారికి ఇబ్బంది కలగకుండా హాస్టల్స్‌ను తెరిచి ఉంచాలని కోరారు. నాయకులు మోహన్ నాయక్, ప్రవీణ్ కుమార్, మౌసిన్, రాము తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బీజేపీకి ప్రజలు బుద్ధిచెప్పాలి

డిచ్‌పల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో రైతు వ్యతిరేక బీజేపీ అభ్యర్థులను ఓడించి, బుద్ధి చెప్పాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచాలని కోరారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. నాయకులు దేవస్వామి, సాయినాథ్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యా కుసుమాలు' పుస్తకావిష్కరణ



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బెటాలియన్ సమీపంలోగల విద్యా హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులు రాసిన కథల పుస్తకం 'విద్యా కుసుమాలు' ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరీక్షల విభాగం సెక్రటరీ, ఖిల్లా డిచ్‌పల్లి హెచ్‌ఎం సీతయ్య హాజరై, మాట్లాడారు. ప్రపంచ సాహిత్యంలో బాలసాహిత్యానికి చాలా విలువ ఉందన్నారు. అనంతరం కథలు రాసిన పిల్లలకు బహుమతులను అందజేశారు. ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు కాసర్ల నరేశ్‌రావు, శారదాహన్మాండ్లు, గంట్యాల ప్రసాద్, చింతల శ్రీనివాస గుప్త, అశోక్ కుమార్, మాదస్తు ప్రణవి, పాఠశాల యజమానులు అనిత, శ్రీశైలం, పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు



సిరికొండ: మండల కేంద్రంలోని వివిధ దుకాణాల్లో మంగళవారం జిల్లా తూనికలు–కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని దుకాణదారులపై కేసులు నమోదు చేశారు. ఆరు కేసులు నమోదు చేసి రూ.21వేల జరిమానా వసూలు చేసినట్లు జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ తెలిపారు. నిజామాబాద్ జోన్ అసిస్టెంట్ కంట్రోలర్ నిర్మల్‌కుమార్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్, సురేందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు అండగా కాంగ్రెస్



ఖలీల్‌వాడి: హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, మక్కాకు వెళ్లిన వారికి అక్కడ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. జిల్లాకేంద్రంలోని నిజామాబాద్ డిస్ట్రిక్ట్ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిజాం ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో హజ్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జీవన్ రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, కూడా పాల్గొన్నారు.

నియామకం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రూరల్, ధర్పల్లి మండల సేవాదళ్ అధ్యక్షులుగా మధు, రోహిత్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం వారికి నగరంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వైశాఖ సంతోష్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాజు, దిలీప్ పాల్గొన్నారు.

ఇందూరును ఓల్డ్ సిటీగా మార్చే కుట్ర

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ మాదిరిగా ఇందూరును మార్చేలా కుట్ర జరుగుతోందని, ఓటమి భయంతో కాంగ్రెస్ వందల సంఖ్యలో మైనారిటీల బోగస్ ఓట్లను సృష్టించిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణగుప్తా అన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడారు. హైదరాబాద్‌లో 5లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని స్వయంగా కాంగ్రెస్ నేత ఫిరోజ్ అన్నారన్నారు. 8వ డివిజన్‌లో నూతనంగా పెరిగిన 280 ఓట్లలో కేవలం 6 హిందువులవి 274 మైనారిటీలవని, వాటిని అడ్రస్ ప్రూఫ్ వెరిఫికేషన్ లేకుండానే సృష్టించారన్నారు. దొంగ ఓట్లను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ గెలవాలని చూస్తోందని ఆరోపించారు. ఇటలీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ దేశాన్ని పాకిస్థాన్ కో, అఫ్ఘనిస్తాన్ కో అమ్మేయడం ఖాయమన్నారు. ప్రజలందరూ బీజేపీతోనే ఉన్నారని, పార్టీ నాలుగు వందల సీట్లు గెలవడం పక్కా అని అన్నారు. కార్పొరేటర్ బైకన్ సుధమధు, ఇల్లందుల మమత ప్రభాకర్, సుమిత్ర కిషోర్, నాయకులు బద్దం కిషన్, ఆనంద్, పవన్, శేఖర్, ముక్తార్‌సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం



ధర్పల్లి: కాంగ్రెస్‌తోనే కేంద్రం, రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని గోవింద్‌పల్లి, మరియాతండా, దమ్మన్నపేట్, రేకులపల్లి, ధర్పల్లి, దుబ్బాక గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని పేర్కొన్నారు. ఎంపీ అర్వింద్ ఐదేళ్లలో ఏ గ్రామానికి ఒక పైసా నిధులు ఇవ్వలేదని, ఇప్పుడు కూడా అభివృద్ధి చేస్తానని చెప్పకుండా మోదీ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేద్దామని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నాయకులు ముప్పగంగారెడ్డి, ఆర్మూర్ బాలరాజ్, నరసయ్య, సుభాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 10.45, 4.40, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)- 1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35, బడే మియా చోటే మియా (3డీ హిందీ)-7.15
స్క్రీన్-3	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10
స్క్రీన్ -4	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్ (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రత్నం (తెలుగు)